# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY



విలేకరులు కావలెను

నమస్తే భారత్

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా విలేకర్లు కావలెను. పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567-8686861338



మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 2 VOLUME : 2 | సంచిక : 30 ISSUE NO : 30 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | బుధవారం, ఏప్రిల్ 23 2025 Wednesday,april,23,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-




## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

– పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్(రాష్ట్ర ప్రభుత్వం)ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతి యుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా–తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు.




## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

- కాల్పుల్లో 27 మంది పర్యాటకులు మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**/శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాట కులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి

వివరాలు 2లో




## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22:** సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు,

వివరాలు 2లో

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల


- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో

వివరాలు 2లో

## తెలంగాణలో ముదురుతున్నా ఎండలు



వివరాలు 2లో

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయి స్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తు న్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపి వేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ–ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు

వివరాలు 2లో



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

- భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**/హైదరాబాద్, ఏప్రిల్ 22:** ప్రభుత్వ ఆలోచన లు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి

వివరాలు 2లో



వివరాలు 2లో

## ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

- జమ్ముకశ్మీర్‌కు హోంమంత్రి అమిత్ షా

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

- మజ్లిస్, బిజెపి మద్యే పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**/హైదరాబాద్, ఏప్రిల్ 22:** హైదరా బాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబం ధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటి స్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన

వివరాలు 2లో

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

(మొదటి పేజీ తరువాయి)

68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.అయితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.


## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. ఎన్ని కకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగ నున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

# తెలంగాణలో ముదురుతున్నా ఎండలు

**● 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక**



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణో గ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది.ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వాతావరణ శాఖ హెచ్చరించి ంది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది.

## పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

**హైదరాబాద్, ఏప్రిల్ 22:** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

(మొదటి పేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు.విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలిన డకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమా చారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్ నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణ చేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్ బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్య దర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయే షన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటిం గ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్ర మార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు. రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

**● పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**/నిజామాబాద్,ఏప్రిల్22:** నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్‌ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్ధిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్ధిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిపై ప్రధాని ఆరా..

**● జమ్ముకశ్మీర్‌కు హెూంమంత్రి అమిత్ షా**




**/శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇవాళ పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని అమిత్‌షాను ప్రధాని ఆదేశించారు.ఈ ఉగ్రదాడిపై అమిత్ షా స్పందిస్తూ.. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించిందన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రవేట్ స్కూల్ బస్సును తనిఖీ చేసిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్




**నమస్తే భారత్సిద్దిపేట** :ఈరోజు సిద్దిపేట పట్టణం వాహన తనిఖీలలో భాగంగా శ్రీ చైతన్య ప్రైవేటు స్కూల్ బస్సును తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పకుండా డ్రైవర్ యూనిఫామ్ ధరించాలని బండి ఫిట్నెస్ ఉందా లేదా ప్రతిరోజు తనిఖీ చేసుకోవాలని సూచించారు పిల్లలను ఎక్కించుకొని పోయేటప్పుడు మరియు ఇండ్ల వద్ద దించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ మరియు వాహనానికి సంబంధించిన ప్రతి ఒక్క పేపర్ ఎప్పుడూ వాహనంలోనే ఉంచుకోవాలని తెలిపారు. స్కూల్ పిల్లలు కాబట్టి వాహనాన్ని నెమ్మదిగా జాగ్రత్తగా నడిపించి పిల్లలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని తెలిపారు. డ్రైవర్ కు క్రమశిక్షణ నిబద్ధత చాలా ముఖ్యమన్నారు. రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. వేసవికాలం అయినందున ఫైర్ ప్రాబ్లం రాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు

# కార్మికుల హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు







**నమస్తే భారత్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా:** కార్మికుల హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు – సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ పురపాలక పరిది లో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం 4 వ మహాసభల సందర్భంగా శంషాబాద్ లోని గార్డెన్ లో ఏర్పాటు చేసే రెండు రోజుల మహాసభలకి మొదటి రోజు కామ్రేడ్లు ఎలైట్ హోటల్ నుంచి ఏఐటిసి జెండాలతో భారీగా ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ గార్డెన్లో జరిగే సభా ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మహాసభల ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని కార్మికులకు సరియైన వసతులు లేక కార్మికుల సమస్యలను పట్టించుకోకపోకపోవడం తో కార్మికుల యొక్క సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయిని అని అన్నారు. అడ్డా కూలీలుగా పనిచేస్తున్న కార్మికుల జీవితాలు మరీ దుర్భరంగా మారాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం నిధులు కేటాయించాల్సి ఉన్న ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు తదితరులు కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు,సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గన్న అరవు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిలక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్, హరి సింగ్ నాయక్, ఎం శ్రీను నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్, నర్రగిరి తదితరులు పాల్గొన్నారు,

# ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

**మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అభినందనీయం**
**ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు**







**నమస్తే భారత్: మణుగూరు** :ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి రైల్వే సైడింగ్ ఆవరణలో సి ఎస్ పి ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ గారితో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సందర్భం ఏదైనా ఎండి బలరాం గారి స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్యఅతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సివిల్ సూపరింటెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు , డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వ యకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగే శ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమా మహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు

# కారు సారు సర్కారు వైపే ప్రజల చూపు

**రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం**
**సారు కోసం మళ్ళీ సమాయత్తమవుదాం**
**కాంగ్రెస్ పాలనలో ఆర్థిక రంగం ఆగమాగం**
**గులాబీ జెండానే తెలంగాణకు బాసట..**
**వరంగల్లు గడ్డమీద ఎగరాలి స్వాభిమాన బావుట**
**చలో వరంగల్..లక్షలాదిగా తరలివెళదాం..**
**బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం.**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపు**



**నమస్తే భారత్, రాజేంద్రనగర్ :** దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచిందని సారు కారు సర్కారు వైపే ప్రజల చూపు ఉన్నదని రాజేంద్రనగర్ టిఆర్ఎస్ ఇన్చార్జి పట్టొళ్ల కార్తిక రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని హుడా కాలిలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టొళ్ల కార్తిక రెడ్డి మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ 27వ తారీకు వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతో త్సవము సందర్భముగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ పాలనే బెస్ట్ అనిదశాబ్దంలో మారిన తెలంగాణలోని గ్రామాల రూపురేఖలు అని కొనియాడుతూ వాటి గురించి వివరంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు టిఆర్ఎస్ వైపు ఉన్నారని అన్నారు.పదేండ్లపాటు పరుగులు పెట్టిన రాష్ట్ర ఆర్థిక రంగం ఇప్పుడు అగమ్య గొచరంగా మారిందన్నారు. జీఎస్డీపీ, తలసరి, జీఎస్టీ వసూళ్లలో గణనీయ వృద్ధి సాధించిన రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాలనలో ఆర్థికం ఆగమాగంఅయ్యాయిందని తెలిపారు. 16 నెలల కాలంలో ప్రజల కొనుగోలు శక్తితగ్గిందన్నారు. ఇందుకు రవాణా శాఖ ఆదాయం పడిపోవడమే నిదర్శనం కాదా అన్నారు.ఉమ్మడి పాలనలో దగాపడిన తెలంగాణ.. పదేండ్ల కేసీఆర్ హయాంలో ధనిక రాష్ట్రంగా విరాజిల్లిందని. ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాల్లో కొత్త శిఖరాలను అధిరోహించిన రాష్ట్రం నేడు అగాధం లో పడిందన్నారు. అయితే, ఏదో శాపం తగిలినట్టు కేవలం 16 నెలల్లోనే మారిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులూ తలకిందులయ్యాయి అయ్యాయిని రాష్ట్ర ప్రజలందరు గమనిస్తున్నారని అన్నారు.జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో జీఎస్టీ వసూళ్లలో దేశానికే తలమానికంగా నిలిచిన ఒకప్పటి తెలంగాణ ఇప్పుడు వెలవెలబోతున్నది. చేతిలో పైసల్లేక ప్రజల కొనుగోలు శక్తి అధఃపాతాళానికి పడిపోయిందన్నారు.మొత్తంగా రాష్ట్ర ఆర్థికరంగం అతలాకుతలమయ్యింది. అందుకే, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని అన్నారు.ప్రజలు ముమ్మాటికి కేసీఆర్ పాలనే కోరుకుంటన్నారని అన్నారు. 15 నెలల పాలన లోనే రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. ప్రజలందరు ఏకమై మరలా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దుద్యాల జయమ్మ శ్రీనివాస్, శంషాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు, పిఎసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్, పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సిపిఐ కార్యాలయంలో మహా పాధ్యాయుడు రష్యా విప్లవ కారుడు కామ్రేడ్ లెనిన్ 155వ జయంతి వేడుకలు

**సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్**




**నమస్తే భారత్: అశ్వాపురం** :అశ్వాపురం సిపిఐ కార్యాలయం నందు, రష్యా విప్లవకారుడు కామ్రేడ్ లెనిన్ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన, సిపిఐ మండల కార్యదర్శి అంతనేని సురేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతూ ఉండగా సామ్రాజ్యవాదాన్ని పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా, పతన దశగా, ఒక మట్టి కాళ్ళ మహా రాక్షసిగా లెనిన్ విశ్లేషించారు. మొదటి ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా రష్యా ప్రజలను నిలిపి 1917 అక్టోబరు విప్లవంతో (నవంబర్ 7) జారు చక్రవర్తుల నిరంకుశ పాలనను ఓడించిసామ్రాజ్యవాదాన్ని సంపూర్ణంగా కూలద్రోసే పోరాట బావుటాను యావత్తు ప్రపంచం ముందు లెనిన్ ఆవిష్కరించాడు. ఇప్పుడు పెట్టుబడికి కూడా యుద్ధాన్ని అదుపులో పెట్టడం అసాధ్యమైంది!" (మయకోవస్కి) అదనపు విలువ కన్నపు దొంగల్ని కన్నంలోనే" కార్ల్ మార్క్స్ పట్టుకుంటే జాతీయ విముక్తి పోరాటాలే, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలలోని సామ్రాజ్యవాద పీడిత దేశాల ప్రజలు విప్లవించడం ద్వారానే యుద్ధాలకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రపంచ శాంతి ఏర్పడుతుందని మనకు చెప్పిన వాడు లెనిన్ ప్రసిద్ధ కవి మయకోవస్కి మాటల్లో చెప్పాలంటే "లెనిన్ బ్రతుకు జనం కొరకు!" "లెనిన్ నేడు లేడూ! చూడు జనంలో ఉన్నాడు. భారతదేశాన్ని తమ ప్రత్యక్ష వలసగా మార్చుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆర్థిక రాజకీయ దోపిడీ అణిచివేతలకు పాల్పడినప్పుడు, అత్యంత సహజంగా భారత జాతీయ నాయకులు సోవియట్ విప్లవం వైపు దాని ఆదర్శాల వైపు చూశారు. ప్రపంచమంతా భూఖండమంతా ఆయనకేసి చూస్తోంది. ప్రతి చోట నుంచీ చైనా నుంచీ, ఇండియా నుంచీ, అమెరికా నుంచీ జీవనాడులు ఆయన్ను పెనవేసుకుని ఉన్నాయి. ఆయన ఆత్మ శాశ్వతంగా అందరికీ చె%శీ%దుతుంది. ప్రపంచ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు లెనిన్ పై దుష్ప్రచారం చేస్తుండటాన్ని ఖండిస్తూ బాలగంగాధర తిలక్ తన 'కేసరి'పత్రికలో 1918 జనవరి లోనే "రష్యా నాయకుడు లెనిన్!" అనే సంపాదకీయంలో లెనిన్ ను శాంతికాముకునిగా కీర్తించాడు. "అగ్ర రాజ్యాలు తమ స్వార్థ ప్రయోజనాలకై యుద్ధాలను రెచ్చగొడుతూ ఉంటే లెనిన్ వాటిని వ్యతిరేకించాడని"అభినందించాడు. అంతేకాక "పేద రైతాంగానికి భూమిని పంచిపెట్టటానికి సంకల్పించడం, పేదలను ఉద్ధరించే గొప్ప విప్లవాత్మక చర్యగా" తిలక్ పేర్కొన్నాడు. ఈయనే కాక వివిధ సందర్భాలలో లాలాజపతిరాయ్, గాంధీ, సుభాష్ చంద్రబోస్ తదితరులు తమ తమ పద్ధతులలో లెనిన్ ను శ్లాఘి%శీ%చారు. సావర్కారు బ్రిటిష్ వాళ్లకు లొంగిపోవటానికి ముందు లండన్ లో ఉండగా లెనిన్ ను ఇండియా హౌస్ లో కలిశాడు. ఉత్తర ప్రదేశ్ లో మధుర ప్రాంతానికి చెందిన రాజా మహేంద్ర ప్రతాప్, బర్కతుల్లా, ఒబేదుల్లా సింధిలనే జాతీయ వీరులతో కలిసి మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 1915లో ఆఫ్ఘనిస్తాన్ లో భారత ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, 1919 లో మాస్కో వెళ్లి స్వయంగా లెనిన్ ను కలిశారు. 1920లో శౌకత్ ఉస్మాని, ఎం.ఎన్ రాయ్ తదితరులు రష్యా వెళ్ళినప్పుడు లెనిన్ స్వయంగా వారిని స్వాగతించాడు. భగత్ సింగ్, సోవియటు విజయాలను శ్లాఘిస్తూ సందేశం పంపిన సంగతి మనకు బాగా తెలుసు. ఆ విధంగా లెనిన్ స్ఫూర్తితో మొత్తంగా ఆసియా ప్రజలకు ప్రత్యేకించి భారత జాతీయ నాయకత్వానికి విడదీయరాని బంధం ఉంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కనపల్లి నాగేంద్రబాబు,సిపిఐ మండల నాయకులు, నారాయణ, రామ్మూర్తి, రఘు, రాము, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రోజు రోజుకు పెరుగుతున్న బీసీ సైన్యం

**ఇందిరానగర్లో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ నియామకం**






**నమస్తే భారత్,షాద్ నగర్ ఏప్రిల్22:**జల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీని మండల మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నియమించారు.అదే విధంగా పరూఖ్నగర్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో బీసీ సేన జిల్లా యువత అధ్యక్షుడు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షుడు గౌరవనీయ బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ %-% "గ్రామ స్థాయిలో మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బీసీ సామాజికవర్గంలో అద్భుతమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రతి బీసీ మహిళ సమాజ మార్పుకు చైతన్యంగా నిలవాలి" అని అన్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షుడు గౌరవనీయ పసుపుల ప్రశాంత్ (షాద్నగర్) మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ మహిళా కమిటీ బలంగా ఏర్పడటం ద్వారా బీసీ మహిళలు సామాజికంగా, రాజకీయంగా మరింత ముందుకు రావడానికి ఇది వేదికగా నిలుస్తుంది" అని అన్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్, యువజన జిల్లా కార్యదర్శి దేశముని శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శాద్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్, భూషణ్ నరేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఫరూఖ్నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ,టౌన్ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి,సుగిరి శారద గౌడ్, ప్రచార కార్యదర్శి చేరుకు మమత, మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మల్కాపురం రవి, చెన్న బాలరాజ్ పాల్గొన్నారు.అలాగే స్రవంతి, అందే పుష్పమ్మ, ప్రచార కార్యదర్శి ఏలూరు వసంత, హాజీపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు సింగారం సరళ తదితర మహిళా నాయకులు పాల్గొని కమిటీకి అభినందనలుతెలిపారు.ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా విభాగం బలపడటం ద్వారా, బీసీ హక్కుల సాధన మరింత దృఢంగా కొనసాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి



**నమస్తే భారత్ / మద్దూరు, (ఏప్రిల్ 22) :** మంగళవారం మద్దూరు మండలంలోని దోరేపల్లి, పల్లెగడ్డ తాండ మరియు మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని విక్రయించటానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే ముందు ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అలాగే కొనుగోలు సెంటర్లకు వచ్చిన ధాన్యం తడవకుండా సంబంధిత అధికారులు రైతులకు కవర్లు అందించాలన్నారు.

వీరి వెంట మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణ్ కుమార్, శ్వేత తదితరులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గుడిబండ తండా వాసి



**నమస్తే భారత్ :-తొర్రూరు** :ఇంటర్ ఫలితాల్లో మండలంలోని గుడిబండ తండా గ్రామపంచాయతీకి చెందిన గిరిజన బిడ్డ గుగు లోతు సునీత ఉత్తమ ప్రతిభ కనబరిచింది. తండాకు చెందిన వెంకన్న వినోదల కుమార్తె సునీత పట్టణంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ చదవగా సెకండ్ ఇయర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించింది.పాఠశాల స్థాయి నుంచే చదువులో ప్రతిభ కనబరిచే సునీత నిర్విరామ కృషిచేసి అత్యుత్తమ మార్కులు సాధించింది.రెక్కడితే డొక్కాడని కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డ అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల కండవాసులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**నమస్తే భారత్ / మద్దూరు, (ఏప్రిల్ 22) :** అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని మద్దూరు మండలం అప్పి రెడ్డి పల్లి గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన ఆల్ ఇండియా ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండా నరసింహులు అన్నారు.

ఈ సమావేశంలో కె. రాములు, యన్. వెంకటప్ప , కె. మల్లేష్ , వై. అంజి , టి. కృష్ణయ్య , వై. రాములు , బాబు , పకిరప్ప , ఏ. అంజి మరియు రైతులు, కూలీలు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

**బుదవారం భైంసాలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్**



**తేదీ, ఏప్రిల్, 22, 2025 నమస్తే భరత్ నిర్మల్ జిల్లా:**రేపు అనగా బుధవారం (23/04/2025) రోజునఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ బైంసా పట్టణంలో క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది కూడా అందు బాటులో అంటారు. బైంసా సబ్ డివిజన్ లొ ఉన్నటువంటి పిర్యాదు దారులు ఎస్పీ గారికి నేరుగా పిర్యాదులు ఇవ్వవచ్చు అన్నారు.

## నిజాయితీగా జీవించడమే నిజమైన దైవ భక్తి

**పివికే 5 ఇంక్లైన్ గని మేనేజర్ శ్యాం ప్రసాద్**



**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** పండుగలు మనిషిని మనిషిగా మానవతా విలువలు కలిగిన మంచి వాడిగా ఉండేందుకే శిక్షణ ఇస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ పివికే పై ఇంక్లైన్ గాని మేనేజర్ శ్యాం ప్రసాద్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం గనిలో జరిగిన "ఈద్ మిలాఫ్ " కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్ ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ రంజాన్ ఉపవాసాలు ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని ఆకలితో అల్లాడే పేదవారికి సహాయం చెసే గుణాన్ని అలవర్చుకునేలా చేస్తాయని అన్నారు. తల్లిదండ్రుల పట్ల మంచితనంతో వ్యవహరించాలని బంధువులతో ఇరుగు పొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండటమే నిజమైన ఆరాధన అని అన్నారు.కార్మిక సంఘాల నాయకులు మల్లికార్జున్, రజాక్ మాట్లాడుతూ కులమత భేదం భావం లేకుండా అందరూ కలిసి అన్ని పండుగలను జరుపుకునే సంప్రదాయం కేవలం కొత్తగూడెం ఏరియాలోనే ఉండటం గర్వకారణం అని అన్నారు. సినీయర్ ఇంజినీర్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కిషోర్ వెల్ఫర్ఆ ఫీసర్ హరీష్, షకీల్, ఇంజనీర్లు శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు గట్టయ్య, రాజయ్య, వీరాస్వామి, హు మాయున్, అంజనేయులు, వీరభద్రం, ఆసీఫ్, ఈద్ మిలాఫ్ కమిటీ సభ్యులు రఫీ, జానీ, ఖాజా పాషా, రబ్బానీ, అతర్ అలి, అక్బర్, సమీర్, మనోహర్, సలీం ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి గోదావరి జలాలు ఇవ్వాలి

**జలాల సాధనకు జరిగే జిల్లా సదస్సు జయప్రదం చేయండి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సాగు భూములకు గోదావరి జలాలు సాదించడం కోసం ఈనెల 25వ తేదీన కొత్తగూడెంలో జరిగే జిల్లా సదస్సు ప్రదర్శనలో జిల్లా రైతులు ప్రజలు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాజెక్ట్ నిర్మించి జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలిస్తే సిపిఎం చూస్తూ ఊరుకోదని అన్నారు. సిపిఎం నిర్వహించిన అనేక పోరాటాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జిల్లాల సాధనకోసమేనని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సాగు భూములు తీసుకుంటారు కానీ వారికి సాగునీరు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం ఇష్టపడటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రుల ప్రయోజనాల కోసం ప్రాజెక్ట్ డిజైన్లు మార్చడం వల్ల కొత్తగూడెం నియోజకవర్గం కిన్నెరసాని ప్రాజెక్టు నుంచి రోల్లపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి రావలసిన సాగు నీరు రాకుండా కుట్ర జరిగిందని విమర్శించారు. అదేవిధంగా సీతారామ ప్రాజెక్టు కాలువ ప్రవహించే మండలాల్లో ఉన్న చెరువులకు అనుసంధానం చేసి జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ పోరాటాల రూపకల్పనకు జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని రాజకీయాలకతీతంగా రైతులు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, ఎం జ్యోతి, కొలగాని బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపియస్




**నమస్తే భారత్ / నారాయణపేట జిల్లా :**కానిస్టేబుల్ నుండి నుండి యం. మోజేస్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది మంగళవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎస్పీ ప్రమోషన్ పొందిన మోజస్ కి హెడ్ కానిస్టేబుల్ పట్టీలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఎంతో ఉత్సాహానిస్తుందని, దాంతోపాటు బాధ్యతను కూడా పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేసి అర్హులను ఎంపిక చేయాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నమస్తే భారత్ / నారాయణపేట జిల్లా :**రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి ఆదేశించారు.ఎంపీడీవోలు, బ్యాంకర్లతో కలెక్టర్ రాజీవ్ యువ వికాసం పథకం అమలు, అర్హుల ఎంపికపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. దీనివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. వయస్సు, కులం, ఆదాయం, ఇతర ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని ఆమె సూచించారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 25 వరకు అర్హుల జాబితాను సిద్ధం చేసి ఉంచాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్డీవో మొగులప్ప, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.ఏ. రషీద్, ఇండస్ట్రీస్ జీఎం భరత్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దముప్పారం సాంఘిక సంక్షేమశాఖ ( హస్టల్ ) ఎత్తివేత కారణం హాస్టల్ వార్డెన్ అధికారులే.నీరుడుసామేలు

**అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి**




**నమస్తే భారత్ :- దంతాలపల్లి :**స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) హాస్టల్ ని సందర్శించి హాస్టల్ పిల్లలతో మాట్లాడి గతవారం రోజులుగా ఎస్సీ హాస్టల్ సామాగ్రి ని తరలించి, సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ అయినా సంగతి తెలిసిందే. దీనిని హాస్టల్ అంతా కలియ తిరుగుతూ పిల్లల సమస్యలు ఫ్యాన్ లు నడవడం లేదు, 6నెలలు గా సోప్ బిల్లు ఇయ్యలేదు. అని వాపోయారు హాస్టల్ లో వంటమనిషి లేకపోవడంతో త్రీవ ఇబ్బందులు పడుతున్నారు.కావున వెంటనే స్పందించి హాస్టల్ వార్డెన్ నియమించి 3వ తరగతి నుంచి పదవతరగతి వరకు పిల్లలకు విద్య ,వైద్యం ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హాస్టల్ వార్డెన్ బాల్ రాజ్ ని అతను పని చేసిన హాస్టల్లో కూడా అక్కడ జరిగిన అవకతవకలపై ఎంక్వైరీ వేసి శాఖ పరమైన తీసుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రామ్ చరణ్, సిద్దు చందు, కిరణ్, అభిరామ్, శోభన్, బాబు తదితరులు పాల్గొన్నారు

## తిప్రాస్ పల్లిలో ఘనంగా ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం



**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం :**ఉట్కూర్ మండలం తిప్రాసపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి అధ్యక్షు లుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డాన్స్ నాటికలు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలు ఉత్సవంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి సార్ గారు మాట్లాడుతూ అత్యుత్తమ విద్యాహరతను కలిగి ఉపాధ్యాయుల ద్వారానే నాణ్యమైన విద్య అందుతున్న ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగు ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యతను వివరించడం జరిగింది. మండల అధ్యక్షులు కే గోవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో ఉన్న వసతుల గురించి సవివరంగా చెప్పడం జరిగింది.

తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే అన్ని రంగాలలో రాణిస్తున్నారని చెప్పడం జరిగింది. 2024 జరిగిన ఎంట్రెన్స్ పరీక్షలు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన యువకులను సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాణిక్ ప్రభు,నర సింహారెడ్డి, పృథ్వీ రాజ్,గీత మేడం, మౌనిక మేడం,రజిత మేడం మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## అన్ని జన్మలలో కల్లా మానవ జన్మే అత్యుత్తమం : డా. కొమ్ము వెంకన్న బాబు



**నమస్తే భారత్,షాద్ నగర్ ఏప్రిల్22:**అన్ని జన్మలలో మానవ జన్మే అత్యుత్తమమైనదని, దీనిని సార్థకం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి, రామ్‌నగర్ కాలనీలోని



అంగన్వాడి కేంద్రంలో కీర్తిశేషులు అడిషనల్ ఎస్పీ పద్మాకర్ రావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డా. వెంకన్న బాబు మాట్లాడుతూ...మనిషిగా జన్మించాక ఎంతకాలం బ్రతికామో కాదు, సమాజానికి ఎంత సేవ చేశామన్నదే ముఖ్యం అని పేర్కొన్నారు. మానవ జీవిత విలువలపై పాఠం చెప్పిన ఆయన, కీర్తిశేషులు పద్మాకర్ రావు సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం పిల్లలకు ఉచితంగా పలకలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అలాగే, సీనియర్ సిటిజన్లను సత్కరించి ఘనంగా సంబరాలు జరిపారు.

ఈ కార్యక్రమంలో రాధా పద్మాకర్ రావు, అర్జున్ రావు, సూపర్‌వైజర్ వెంకటమ్మ, టీచర్లు పద్మ, జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం జడ్పి సీఇఓ శైలజ



**నమస్తే భారత్ / నారాయణపేట జిల్లా :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని సీ ఇ ఓ శైలజ అన్నారు నారాయణపేట జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సింగారం లొ నారాయణపేట ఐ సి డి ఎస్ ప్రజాక్ట్ ఆధ్వర్యంలో జరిగిన పోషన్ పక్షం సంబరాలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు నారాయణపేట ప్రజాక్ట్ లోని అంగన్ వాడి టీచర్లు మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటమ్మ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం,

ఆరు నెలలు నిం డిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ వెంకటమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్ ఓ జయ డిప్యూటీ డి ఎం ఎహెచ్ ఓ శైలజ సీడీ పీ ఓ వెంకటమ్మ మెడికల్ ఆఫిసర్ ప్రభావతి సూపర్ వేజర్ లు సరోజ శ్రీ లత రాజేశ్వరి గీత అంగన్ వాడి టీచర్లు గర్భిణీ బాలింత లు పాలుగోన్నారు

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల

**అత్యుత్తమ ఫలితాలు సాధించడం పై స్థానికంగా హర్షం**

**నమస్తే భారత్ :-తొర్రూరు :**ఇంటర్ ఫలితాల్లో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల సత్తా చాటింది. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎమ్మెల్టి ప్రథమ సంవత్సరంలో గాయాల సౌమ్య 483/500 మార్కులు సాధించగా, ఎం పి హెచ్ డబ్ల్యు ఫస్ట్ ఇయర్ లో మిడతపల్లి రమ 473 , ద్వితీయ సంవత్సరంలో బాధావత్ మమత 920 మార్కులు సాధించారు. ఎమ్మెల్టీ ప్రథమ సంవత్సరంలో వల్లాల వర్షిత 462, ద్వితీయ సంవత్సరంలో జలగం అశ్విని 809,

ఎంపీహెచ్ డబ్ల్యూ ప్రథమ సంవత్సరంలో బాధావతు అనూష 449, ఇస్లావత్ అనూష 436, బానోతు రాజేశ్వరి 435, బానోతు నందిని 429, రమావత్ మౌనిక 429 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బాదావత్ మమత 920, హెచ్చు వైష్ణవి 900, శివరాత్రి ప్రవంతి 889, జెల్ల భవ్య శ్రీ 885 మార్కులతో సత్తా చాటారు. ఈటి ద్వితీయ సంవత్సరంలో తలారి చరణ్ 808 మార్కులు సాధించారు.

ఓవరాల్ గా కళాశాల 87 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమంగా నిలిచింది.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ జాటోత్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు మచ్చ సాగర్, భూక్యా శ్రీను లు అభినందించింది.




## ఈనెల 24న, అబ్బాయిపాలెం గ్రామంలో మెగా ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు**




**నమస్తే భారత్ :-మరిపెడ :**ఈనెల 24న, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలలకు ఉచిత కంటి ఆపరేషన్ పై అవగాహన కల్పిస్తు క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ ఆవరణలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరంకు సంబంధించిన ప్రచార ఆటోను ప్రారంభించి ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 24న, గురువారం రోజున మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణ లొ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జీరాక్స్ లు మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రోజు వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి , మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో సాయి సందీపని కళాశాల ప్రభంజనం

**నమస్తే భారత్ :-మరిపెడ :**నేటి ఇంటర్ ఫలితాలలో స్థానిక మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గల సాయి సందీపని ఒకేషనల్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు ఎంఎల్ టీ సెకండ్ ఇయర్ విభాగం నందు చింతల రమ్య 921 మరియు ఎం పి హెచ్ డబ్ల్యు సెకండ్ ఇయర్ విభాగం మూడు నందిని 906 సెకండ్ ఇయర్ విభాగం సిహెచ్ సంతోష్ 906 మరియు ఎం పి హెచ్ డబ్ల్యు ప్రథమ సంవత్సరం బాదావత్ నిర్మల 454 ఎల్ యం టి ప్రథమ సంవత్సరం లో 459 ప్రథమ సంవత్సరం లో నేతావత్ తిరుమల 456 మరియు ఎం ప్రియాంక 447 వొర సంతోష్ 430 జి మహేష్ 416 ఎస్ ఉమారాణి 871 ఎల్ అబిలాల్ 859 డి అశోక్ 822 మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ రాచకొండ రామచంద్రయ్య, ఇన్చార్జి ప్రిన్సిపల్ నిరుడు ఉప్పలయ్య, అధ్యాపకులు కారంపూడి సత్యనారాయణ, జి శ్రీలత, జి హిమబిందు, ఎన్ దేవేందర్ లు మంచి మార్కులు సంపాదించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు విద్యార్థులు కళాశాలలో జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు కళాశాల పోషకులకు యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 08 మందికి 21,500/- వేల రూపాయల జరిమానా

**నమస్తే భారత్ / సిద్ధిపేట:**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ? 21,500/–వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు కె. ప్రవీణ్ కుమార్సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## ప్రపంచ తెలుగు సాహితి సంబరాలు కార్యక్రమంలో పాల్గొనేందుకు కవి నాల్లం శ్రీనివాస్ కు ఆహ్వానం



**నమస్తే భారత్ :–తొర్రూర్ :**శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక సీఈఓ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన మే 10, 11వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మండపంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితి సంబరాలు, సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు కవి మహానగరం న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ ఆహ్వానం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ కళా వేదిక ప్రతి నెల కవులనుప్రోత్సహించేందుకు తెలుగు భాష ను బతికించేందుకు సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేందుకు నిరంతరం ప్రతి నెల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు గడిస్తూ ప్రశంసలు అందుకుంటున్న ఏకైక సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక అని అన్నారు. ఏనాడు కవుల నుండి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ఎంతోమంది కవులను.ప్రోత్సహిస్తూ కవి స్థాయి నుండి ముఖ్య అతిథుల స్థాయికి తీసుకెళ్లిన ఘనత కత్తిమండ ప్రతాప్ కే దక్కుతున్న వారన్నారు.


## పదో వార్డు లో సమస్యలను వెంటనే స్పందించి

**మరిపెడ మున్సిపల్ కమిషనర్**
**బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ నాయకులు**



**నమస్తే భారత్ :–మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లొని మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పదో వార్డు మాకుల తండ బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ నాయకులు మాకులతండా లో ఉన్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ వారు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది వెంటనే స్పందించి వీధిలైట్లు, సైడ్ కాలువలు పైపులైన్ లీకేజీ, కరెంటు వైర్ల సమస్యలను మున్సిపల్ కమిషనర్ కి చూపించి వీధిలైట్లు పెట్టాలని, సైడ్ కాలువలు శుభ్రం చేయాలని, పైపు లైన్ లీకేజీ పనులను వెంటనే మరమ్మతులు చేయాలని, కరెంటు వైర్ సమస్యలు పరిష్కరించాలని రోడ్లు ఇరువైపులా ఉన్న ముళ్ళ కంపలను డోజర్ సహాయంతో శుభ్రం చేయాలని కమిషనర్ కి చెప్పడం జరిగింది మాకుల తండ మొత్తం తిరిగి ఉన్న సమస్యలు అన్ని చేపిస్తానని చెప్పడం జరిగింది.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు




**నమస్తే భారత్ :–తొర్రూరు :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రామ్ చరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 466 మార్కులు, బి శరణ్య మోలి 464 మార్కులు, జి కీర్తన 452 మార్కులు, బి దీపిక, ఎం అభినవ్ అమృత 461 మార్కులు, బి హాసిని 460 మార్కులు సాధించారు. అదేవిధంగా సిఇసి విభాగంలో దియా మండల్ 469 మార్కులు సాధించారు. కాగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్ వైష్ణవి 986 మార్కులు 983 మార్కులు ఎం సోనియా 981 మార్కులు బైపిసి విభాగంలో ప్రియాంక బౌమిక్ 967 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేఎల్ఎన్ ఆచార్య, కే సత్యనారాయణ రెడ్డి , శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రథమ వార్షికోత్సవం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు



**నమస్తే భారత్, కుత్బుల్లాపూర్ :** మంగళవారం, దూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బ్రహ్మ చారి, ఈ విద్యా సంవత్సరంలో జరిగిన అన్ని కార్యక్రమాలకు చెందిన నివేదికను చదివి వినిపించారు. అంతే కాకుండా స్కూల్ లో విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని అన్నారు. ఈ పాఠశాల నుండి సుమారు 30 బ్యాచ్ ల విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకొని వెళ్లారని గుర్తుచేశారు. ప్రస్తుతం అ పూర్వ విద్యార్థులు అయిన శివకుమార్, పూజారి మహేష్, నాగరాజు యాదవ్ లు పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక మాజీ కౌన్సిలర్ సరిత శివకుమార్ మాట్లాడుతూ., ఈ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలకు మంచిగా చదువు చెప్పే గురువులు మన దగ్గర ఉన్నారని కొనియాడారు. తాము కూడా ఇదే స్కూల్లో విద్యాబోధన చేసుకునందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామిచ్చారు . అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పీపుల్స్ న్యూస్ ఆధ్వర్యంలో పిట్ల శంకర్ కు సన్మానం

**శుభాకాంక్షలు తెలియజేసిన పీపుల్స్ న్యూస్ అధినేత శ్రవణ్**



**నమస్తే భారత్, కుత్బుల్లాపూర్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా పిట్ల శంకర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ గాజులరామారంలోని పత్రిక కార్యాలయంలో టిడబ్ల్యూజెఎఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు పిట్ల శంకర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాల్సినటువంటి బెనిఫిట్స్ పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలా ఉండగా అధ్యక్షుడు పిట్లా శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**పేదల సొంతింటి కలను సాకారం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు**




**తేదీ, ఏప్రిల్ 22, 2025–నమస్తే భరత్ నిర్మల్:–**పట్టణంలో కలెక్టర్ కార్యాలయ సమావేశంలోమంగళవారం ఆయన సచివాలయం నుంచి సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవ ర్గానికి తొలి విడతలో 3,500 ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే, తక్షణమే తొలగించాలని తెలిపారు. బేస్మెంట్ దశ పూర్తిచేసిన లబ్ధిదారులకు మొదటి విడత కింద లక్ష రూపాయలు ఇప్పటికే విడుదల చేసినట్టు తెలిపారు. సామాగ్రి ధరలు కృత్రిమంగా పెరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్టణాల్లో జీం3 మోడల్ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను తాత్కాలికంగా నియమించి శిక్షణనందిస్తున్నట్టు వెల్లడించారు. భూ భారతి చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో వర్క్‌షాపులు నిర్వహించాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ రాయితీ గడువు మరలా పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహనా సదస్సుల వివరాలు, మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని మంత్రి, సీఎస్‌కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జె(ఐ జె యు) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

**ముఖ్య అతిధి గా పాల్గొన్న మఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనన్న )**



**నమస్తే భారత్,షాద్ నగర్ ఏప్రిల్22:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం టీ యూ డబ్ల్యూ జె(ఐ జె యు) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనన్న ), రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ని వారు శుభాకాంక్షలు.తెలియజేశారు.నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ లో అధ్యక్షుడిగా నర్సింహా ( ఎన్ టివి), ఉపాధ్యక్షులుగా సలీం (1టివి), శ్రీనివాస్ (స్టూడియో 18), శివ ( సి వి ఆర్ టివి) ప్రధాన కార్యదర్శి గా ఫయాజ్ ( బిగ్ టివి),సంయుక్త కార్యదర్శి గా విష్ణు (6 టివి), రాజు (మెగా టివి), సాబెర్ ( ఏ ఎన్ ఎన్ టివి), కోశాధికారి గా రజ్జాక్ ( మున్సిఫ్ టీవీ ) ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ని టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) తరుపున సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయిలో రెండు ప్రథమ ర్యాంకులు సాధించిన భాగ్యరధి జూనియర్ కళాశాల విద్యార్థులు



**నమస్తే భారత్, కుత్బుల్లాపూర్ :**భాగ్యరధి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవలి ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు. వివిధ గ్రూపులలో పలు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో కళాశాల గౌరవాన్ని పెంచారు.సీనియర్ బైపీసీ గ్రూపులో చదువుతున్న ఆఫ్షన్ జేబీన్ 996/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఎంపీసీ గ్రూపులో ఎల్.రవీన 990/1000 మార్కులతో, సీఈసీ గ్రూపులో షాహిమా 983/1000 మార్కులతో, ఎంఈసీ గ్రూపులో బి.నందిని కూడా 983/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించారు.జూనియర్ ఇంటర్మీడియట్ లోనూ సానియా బేగం (ఎంఈసీ గ్రూపు) 495/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. బైపీసీ గ్రూపులో ఎండి.అవేజ్ 435/440 మార్కులు, ఎంపీసీ గ్రూపులో ఎల్.అంజలి 463/470 మార్కులు, సీఈసీ గ్రూపులో ఎస్.అనూష 480/500 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరానికి పూర్తి ట్యూషన్ ఫీజును మాఫీ చేస్తున్నాం. భాగ్యరధి కళాశాల తక్కువ ఫీజుతో అత్యున్నత ఫలితాలు అందించడంలో ముందుంది. ఈ ఏడాది రెండు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం గర్వకారణం," అని తెలిపారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సిహెచ్.గోవిందరెడ్డి, కె.రామకృష్ణ, జి.రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఓడినవాడే నిజమైన గెలుపు ఎలా ఉండాలో చూపించగలడు



**ధైర్యంగా ఉండు. గర్వంగా నడుచుకో. నమ్మకంగా ప్రయత్నించు**
**బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్**

**నమస్తే భారత్,షాద్ నగర్ ఏప్రిల్22:**ఇంటర్ ఫలితాలు విడుదలైన ఈ సమయంలో, ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులై విజయాన్ని అందుకున్న విద్యార్థులందరికి హృదయపూర్వక అభినం దనలు. మీరు చూపిన కృషి, పట్టుదల తప్పకుండా అభినందనీయమైనవి. మీరు రేపటి భారత భవిష్యత్తు నిర్మాణానికి స్ఫూర్తిగా నిలవాలి.అయితే, ఈ సందర్భంలో ప్రత్యేకంగా పేయిల్ అయిన విద్యార్థుల గురించి మాట్లాడాలి అనిపిస్తోంది. ఎందుకంటే మీరు ప్రస్తుతం గుండెల్లో ఏదో భారం మోస్తున్నారు. కానీ అది శాశ్వతం కాదు, అది ఓ తాత్కాలిక జారుడు బండిని మించినది కాదు.పరీక్షలో ఓడిపోతే జీవితంలో ఓడిపోయినట్టు కాదు.బహుశా మీరు ప్రయత్నించారు, కానీ కొన్ని కారణాల వల్ల ఫలితాలు అనుకున్నట్టు రాలేదేమో. అది మీ లోపం కాదు, అది ఒక అవకాశం మీరు ఎంత బలంగా తిరిగి రావాలో తెలియజేసే పరీక్ష.పెయిల్ అయ్యారని గుండె చెదరుకోవద్దు.విజయానికి వెళ్లే దారి చిన్న చిన్న ఓటముల గుండా పోతుంది. ఈ ఫలితాలు మీ నిజమైన సామర్థ్యానికి కొలమానం కావు. మీ శ్రమకు విలువ ఇవ్వండి, మీ కలలకు మళ్లీ రైల్ ఎక్కించండి. మళ్లీ ప్రయత్నించండి, ఈ సారి గెలుపు తప్పదనే నమ్మకం పెంచుకోండి.నేను వ్యక్తిగతంగా మీకోసం ఉన్నాం. మీరు ఎక్కడ కూలిపోతే అక్కడే మిమ్మల్ని లేపేందుకు, ముందుకు నడిపించేందుకు మేమున్నాం.మీరు గెలవాలి. మీ కుటుంబానికి గర్వకారణంగా నిలవాలి. ఈరోజు పేయిల్ అయినా, రేపు మీరు టాపర్స్ లిస్ట్‌లో ఉండాలన్నదే మా ఆకాంక్ష.

## ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు

**తేదీ, ఏప్రిల్ 22, 2025–నమస్తే భారత్ నిర్మల్:–**జిల్లా మంగళవారం ఆయన సభ్యులతో కలసి జిల్లాలో పర్యటించారు. సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన బృందంతో కలిసి తనిఖీ చేశారు. చిన్నపిల్లలు, గర్భిణులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించి, ఎలాంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. తరువాత జామ్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, వారికి అందుతున్న ఆహారంపై సమాచారం సేకరించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుని శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని, సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అవసరమని అన్నారు. కడ్తాల్ గ్రామంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆయన, పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం అర్హులకూ చేరేలా చూడాలని రేషన్ డీలర్లకు సూచించారు. పంపిణీ చేసే బియ్యంలో పోషక విలువలు ఉన్నాయని చెప్పారు. అనంతరం బియ్యం నిల్వ కేంద్రాన్ని పరిశీలించారు.










ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కమిషన్ సభ్యులు వి.ఆనంద్, ఆర్.శారద, ఎం.భారతి, బి.జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఈఓ పి.రామారావు, డిఎంహెచ్వో రాజేందర్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా సంక్షేమశాఖ అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి**
**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**
**ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదు**
**ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు జనాభా ఆధారంగా గ్రామాలకు మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశలోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి ప్లస్ 3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.
4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు జిల్లా స్థాయి ఉన్నతాధికారులపై అధికంగా ఉంటుందని అన్నారు.
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 శాతం రాయితీని అందించామని దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**Narayana college**

**Cherukuri Anvitha, 468/470 , Inter first year, MPC group, Kompally branch, Telangana state 2 nd topper, Narayana college, Kompally branch**

## ఏకంగా రూ. 400 కోట్లు మన పేడకు విదేశాల్లో ఇంత డిమాండా

**హైదరాబాద్ :**సాధారణంగా మన రైతులు వారి పొలాలను సారవంతం చేసేందుకు పశువుల పేడను ఎరువుగా ఉపయోగించడం మనకు తెలిసిందే. అయితే ఇప్పుడు ఇదే ఫార్ములాను కువైట్ కు చెందిన అరబ్ షేక్‌లు కూడా నమ్ముతున్నారు. పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్న మన దేశం నుంచి ఏకంగా రూ.400కోట్ల విలువైన ఆవు పేడను వారు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ వారు ఈ పేడను ఎందుకు కొంటున్నారు? దీని వెనుక ఉన్న కారణం తెలుసుకుందాం.మనదేశంలో పశువుల పేడ సహజ ఎరువుగా పరిగణిస్తుంటాం. ఇది నేల పోషక విలువలను పెంచడమే కాకుండా, పంట దిగుబడిని కూడా పెంచుతుంది. తరతరాలుగా భారతీయ రైతులు ఈ సంప్రదాయ పద్ధతినే అనుసరిస్తున్నారు. దీంతో ఇప్పుడు కువైట్‌లోని అరబ్ షేక్‌లు కూడా ఇదే విధానాన్ని పాటించాలని భావిస్తున్నారు. వారు భారతీయ ఆవుల పేడను దిగుమతి చేసుకోవడానికి ప్రధాన కారణం వారి ఖర్జూర పంటల దిగుబడిని పెంచడమే.కువైట్‌లో ఖర్జూర పంటలే ప్రధానమైన వ్యవసాయ ఉత్పత్తి. అయితే, అక్కడి నేల పరిస్థితులు కొన్నిసార్లు ఆశించిన స్థాయిలో దిగుబడిని అందించడం లేదు. దీంతో భారతీయ ఆవుల పేడ సహజమైన ఎరువుగా పనిచేసి, ఖర్జూర చెట్లకు అవసరమైన పోషకాలను అందజేస్తుంది. దీనివల్ల ఖర్జూర పండ్లు పెద్దవిగా, ధిక దిగుబడితో వస్తాయని వారు నమ్ముతున్నారు. అంతే కాకుండా సహజ ఎరువులు వాడడం వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది.మనదేశం నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఆవు పేడను కువైట్ దిగుమతి చేసుకోవడం నిజంగా వింత విషయమే. ఓ వైపు మన రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడుతుంటే.. మరోవైపు మన దేశంలోని పేడకు విదేశాల్లో ఇంత డిమాండ్ ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే, ఈ వార్త మన రైతులకు ఒక కొత్త ఆదాయ వనరుగా మారే అవకాశం కూడా ఉంది. మొత్తానికి, భారతీయ ఆవుల పేడ కువైట్‌లోని కర్జూర పంటలకు బంగారు పంట పడిస్తుందో లేదో చూడాలి.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత మరణానంతరం తొలి ఫోటో విడుదల

**హైదరాబాద్ :**క్రైస్తవ మత గురువు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆరాధ్య దైవం పోప్ ఫ్రాన్సిస్ సోమవారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మరణానంతరం వాటికన్ అధికారులు తొలి ఫోటోను విడుదల చేశారు.ఈ ఫోటోలో పోప్ ఫ్రాన్సిస్ ప్రశాంతంగా నిద్రపోతున్నట్టుగా ఉన్నారు. వాటికన్ అధికారులు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు సంబంధించిన తేదీలను ఇంకా ప్రకటించలేదు. అయితే, శుక్రవారం లేదా ఆదివారం మధ్య అంత్యక్రియలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ విశ్వాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.పోప్ ఫ్రాన్సిస్ మరణంపై వాటికన్ అధికారులు అధికారిక ప్రకటన చేశారు. ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ విశ్వాసులకు తీరని లోటని పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ తన జీవితకాలంలో పేదలు, అనగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారు. ఆయన బోధనలు, సందేశాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిని ఇచ్చాయి.

# ఇన్ స్టాగ్రామ్ మీ వయసును కనిపెట్టేస్తుంది

**హైదరాబాద్ :**ఇన్ స్టాగ్రామ్ వాడుతున్నారా అయితే మీ వయసు గురించి అబద్ధం చెబితే ఇక మీదట కుదరదు. పిల్లలు తమ నిజమైన వయసును దాచిపెట్టి సైన్ అప్ చేస్తున్నారని గుర్తించిన ఇన్ స్టా గ్రామ్ అలాంటి వారిని పసిగట్టేందుకు ఒక పవర్ ఫుల్ ఏఐ టూల్ ను రంగంలోకి దించింది. ఈ టూల్ ఎలా పనిచేస్తుంది? టీనేజర్లను ఎలా గుర్తిస్తుంది లాంటి వివరాలను తెలుసుకుందాం.ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా సోమవారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. కొంత కాలంగా ఇన్‌స్టా ఈ ఏఐ టూల్‌ను ఉపయోగిస్తోందని, ముఖ్యంగా టీనేజర్లు తమ వయసును ఎక్కువగా చూపి అకౌంట్ క్రియేట్ చేస్తే వెంటనే ఈ టూల్ అలాంటి వారిని గుర్తించి టీన్ అకౌంట్ గా మారుస్తుందని తెలిపింది.ఈ టీన్ అకౌంట్‌లకు పెద్దల ఖాతాల కంటే ఎక్కువ లిమిట్స్ ఉంటాయి. అపరిచితుల నుండి వచ్చే ప్రైవేట్ మెసేజ్ లను పరిమితం చేయడం, సెన్సెటివ్ కంటెంట్ చూడకుండా ఆంక్షలను విధించడంతో పాటు అప్పటికే ఫాలో అవుతున్న వ్యక్తుల నుంచి మాత్రమే మెసేజ్‌లను రిసీవ్ చేసుకునేలా అకౌంట్ ను మారుస్తుంది.అంతే కాకుండా ఈ ఖాతా యూజర్లు 60 నిమిషాల కంటే ఎక్కువసేపు ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంటే వారికి నోటిఫికేషన్లతో కూడిన హెచ్చరికలను కూడా జారీ చేస్తుంది. రాత్రి 10 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు నోటిఫికేషన్లు ఆగిపోతాయి. అంతేకాకుండా, డైరెక్ట్ మెసేజ్‌లకు ఆటోమేటిక్‌గా రిప్లైలు పంపే 'స్లీప్ మోడ్' ఆప్షన్ కూడా దాని కదే యాక్టివేట్ అవుతుంది.టీన్ ఖాతాలకు సంబంధించిన ఈ సమాచారాన్ని వారి తల్లిదండ్రులకు కూడా నోటిఫికేషన్ల రూపంలో పంపి వారు తమ పిల్లలతో ఏ విధంగా సంభాషణలు జరుపవచ్చున్న విషయాలను కూడా మెటా తెలుపుతుంది.

## భూభారతి చట్టంతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు**





**తేదీ, ఏప్రిల్ 22,2025-నమస్తే భరత్ నిర్మల్:-**జిల్లామంగళవారం పెంబి, దస్తురాబాద్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని చెప్పారు. భూముల హక్కుల భద్రతతో పాటు వివాదాల వేగవంత పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటోందన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల క్రమబద్ధీకరణ, భూముల మ్యాపింగ్, భూధార్ కార్డుల పంపిణీ వంటి అంశాల్లో రైతులకు మేలు కలగనుందని వివరించారు. ధరణి పోర్టల్‌లో లేని భూ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ వివాదాల విషయంలో ఉచిత న్యాయసహాయం, అప్పీల్ ప్రక్రియలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్లు లక్ష్మణ్, సర్వరాజ్, వ్యవసాయ శాఖాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి మాలదారులకు అన్నదానం, సాయంత్రం పాలు పండ్లు పంపిణీ



**నమస్తే భారత్ :-తొర్రూర్ :**మహబూ బాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన కంటాయపాలెం రోడ్డులో గల పాటి మీద శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో హనుమాన్ మాల ధారణ స్వీకరించిన 60 మంది స్వాములకు మధ్యాహ్న భిక్ష మరియు సాయంత్రం పండ్లు పాలు అల్పాహారం మరియు వచ్చినటువంటి భక్తులకు కూడా పట్టణ కేంద్రానికి చెందిన బ్రహ్మశ్రీ ఇటుకేల రాజేంద్రప్రసాదాచార్యులు ధర్మపత్ని సునీత మరియు ఇటికేల రాధాకృష్ణమాచార్యులు ధర్మపత్ని మమత ఓంకార్ జ్యువెలర్స్, మరియు ఇటికేల విశ్వప్రకాశాచార్యులు ధర్మపత్ని విజయలక్ష్మి లలితాంబిక జ్యోతిష్యాలయం మరియు కుటుంబ సభ్యులు. పంపిణీ చేసి మంగళవారం రోజు దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో అన్ని దానాలలో కెల్లా అన్నదానాన్ని మించిన దానము మరొటి లేదని భక్తికి, నమ్మకానికి విశ్వాసానికి ప్రతీక, సర్వారిష్టాలను తొలగించే అతిబలవంతుడు ఆంజనేయుడు అని వారు కొనియాడారు. ఎంతో ఏకాగ్రతతో నియమనిష్టలతో 21 రోజు 41 రోజు హనుమాన్ మాలధారణ స్వీకరించిన స్వాములకు అన్నదానం చేయడం మాకెంతో సంతృప్తినిచ్చిందని వారన్నారు. ఇంకా ఎవరైనా ఆసక్తిగల దాతలు హనుమాన్ మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకు వచ్చి ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కావచ్చని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మిత్రులు మరియు బంధువులు కేశెట్టి చిన్న శ్రీనివాస్ ,బొమ్మకంటి సంజయ్, రాగి ఈశ్వర ప్రసాద్ శర్మ ,సుద్దాల శరత్ శర్మ ,దాశరోజు రిషికేశ శర్మ ,భూసాని ఉపేందర్ ,సర్వే.నాగరాజు ,బొమ్మకంటి సందీప్ ,రాజు ,ఇంకా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వేతన చెల్లింపు చట్టం 1936 ప్రకారం కనీస వేతనం చెల్లించాలి



**నమస్తే భారత్ / మద్దూరు, (ఏప్రిల్ 22) :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథలో పనిచేస్తున్న 18 వేల మంది కార్మికులకు వేతన చెల్లింపు చట్టం 1936 ప్రకారం వేతనాలు చెల్లించాలని మంగళవారం మద్దూరు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి నీరు అందించే మిషన్ భగీరథ పథకం విజయవంతం కావడంలో అధికారులతో పాటు అందులో పని చేసే కార్మికుల శ్రమ కూడా ఉందని, కావున తమను కూడా కార్మికులుగా కాకుండా ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికుల నిరంతర శ్రమ వల్లే మిషన్ భగీరథ పథకానికి అనేక అవార్డులు రివార్డులు వచ్చాయని, అలాంటి మాకు ప్రావిడెంట్ ఫండ్ తో పాటు ప్రతివారం ఒక ఒకరోజు సెలవు, ఉద్యోగులకు కల్పించే ఇతర అలవెన్స్ లు కల్పించాలన్నారు.మిషన్ భగీరథ కార్మికులు భాలప్ప,నరేష,రమేష్,మల్లేష్ మరియు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ లో చంపక్ ఆటగాళ్ల మధ్యలో 'చమక్'



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే కేవలం ధనాధన్ స్కోర్లు.. ఫటాఫట్ వికెట్లే కాదు.. కొత్త కొత్త ప్రయోగాలు.. చీర్ గర్ల్స్.. డ్రోన్ కెమెరాలు.. ఇంపాక్ట్ ప్లేయర్లు.. ఇవన్నీ ఇప్పటికే చూశాం.. మరి ఈ సీజన్ లో ఏమిటి ప్రత్యేకత అంటారా?ప్రస్తుతం మ్యాచ్ టాస్ వేయడానికి అఫీషియల్స్ గ్రౌండ్ లోకి వస్తుండగా వారితో ఓ స్పెషల్ కనిపిస్తుంటుంది గమనించారా? అయితే అది మనిషి కాదు మర మనిషి కూడా కాదు. మరేమిటి అంటారా? మర శునకం.ఎన్నో ప్రత్యేకతలతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆకట్టుకుంటోంది. అందులో మరింత అట్రాక్షన్ రోబో డాగ్. వాస్తవానికి ఈ ఏడాది మార్చి 22న ఐపీఎల్ షురూ అయితే.. రోబో డాగ్ వచ్చింది మాత్రం ఈ నెల 13న. తాజాగా దానికి నామకరణం కూడా చేశారు.రోబో డాగ్ కు ఒకప్పుడు భారత్ లో విశేష ఆదరణ పొందిన పిల్లల పక్ష పత్రిక చంపక్ పేరును ఖాయం చేశారు. ఐపీఎల్ ఎక్స్ ఖాతా ద్వారా ఈ పేరును వెల్లడించారు. అయితే, ఇదేమీ తేలిగ్గా చేయలేదు.మీరే పేరు పెట్టండి అంటూ ప్రేక్షకులను ఐపీఎల్ నిర్వాహకులు కోరారు. బడ్డీ, జఫ్ఫా, చంపక్, చుల్ బుల్ అనే పేర్లను ఇచ్చారు. అయితే, చంపక్ కు 76 శాతం మంది ఓటేశారు. బడ్డీకి 10 శాతం, జఫ్ఫాకు 7 శాతం, చుల్ బుల్ కు 7శాతం ఓట్లు పడ్డాయి.అదే మరి ధోనీ స్పెషల్ఇక చంపక్ గురించి చెప్పాలంటే.. దాని విన్యాసాలు మామూలుగా ఉండవు. మనం గెంతితే గెంతుతుంది.. ప్లేయర్ల మధ్యలోకి వెళ్లి షేక్ హ్యాండ్ ఇస్తుంది. వాళ్లతో ఆడుతుంది కూడా. మైదానంలో దీని సందడి చూసిన ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. చంపక్ పేరును ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ముంబా ఇండియన్స్ (ఎంఐ) మధ్య మ్యాచ్ కు ముందు ప్రకటించారు.పవర్ ఫుల్ ఫీచర్లున్న చంపక్.. నడవగలదు, దూకగలదు, కూర్చోగలదు కూడా. దీని ముందు భాగంలోని కెమెరాతో ప్రేక్షకులకు వినూత్న వీక్షణ అనుభవాన్ని అందిస్తుంటుంది.కొసమెరుపు: ఐపీఎల్ మ్యాచ్ ల సందర్భంగా చంపక్ ఆటగాళ్లను ఓ ఆటాడుకుంటోంది. అయితే.. సీఎస్కే కెప్టెన్ ధోనీతో మాత్రం దాని ఆటలు చెల్లలేదు. ఎందుకంటే ధోనీ.. వస్తూనే దానిని తిప్పేసి పడుకోబెట్టాడు. దీంతో చంపక్ కదల్లేకపోయింది.

# శ్రేయస్ అయ్యర్ చెల్లెలని వదిలిపెట్టని దుర్మార్గులు



శ్రేయాస్ అయ్యర్ చెల్లెలు శ్రేష్టా అయ్యర్ అభిమానుల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓటమి పాలైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 157 పరుగులు చేసింది. అనంతరం ఈ లక్ష్యాన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18.5 బంతుల్లోనే ఛేధించి విజయాన్ని సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ ఓడిపోవడంతో ఆ జట్టు అభిమానులు కెప్టెన్ శ్రేయాస్‌పై ఫైర్ అయ్యారు. కుటుంబ సభ్యులను సైతం ఘాటుగా విమర్శించారు.దీనిపై శ్రేయాస్ అయ్యర్ చెల్లెలు శ్రేష్టా అయ్యర్ స్పందిచారు.పంజాబ్ కింగ్స్ ఓటమికి శ్రేయాస్ కుటుంబ సభ్యులను నిందించడంపై ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఘాటైన పోస్ట్ పెట్టారు. జట్టును కేవలం ప్రోత్సహించినందుకు తమ కుటుంబాన్ని నిందించడం చాలా నిరాశ కలిగించిందని ఆమె అన్నారు. శ్రేష్టా అయ్యర్ తన పోస్ట్‌లో అభిమానుల యొక్క "కురుచ బుద్ధి"ని ఎత్తిచూపారు. తాము స్టేడియంలో ఉన్నా లేదా దూరం నుండి మద్దతు తెలుపుతున్నా, జట్టుకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. గెలుపు ఓటములు ఆటలో సహజమని, తెర వెనుక నుండి ట్రోల్ చేసేవారికి వాస్తవాలు పట్టవని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. కొందరు అభిమానులు హద్దులు మీరి వ్యక్తిగత దూషణలకు పాల్పడటం బాధాకరమని శ్రేష్టా ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక క్రీడా జట్టుకు సంబంధించిన విషయం మాత్రమేనని, ఆటగాళ్ల కుటుంబాలను ఇందులోకి లాగడం సరికాదని ఆమె సూచించారు. తన సోదరుడికి, అతని జట్టుకు తాను ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానని ఆమె ధైర్యంగా ప్రకటించారు. విమర్శలు తనను ఏ మాత్రం కదిలించలేవని, ఇది కేవలం విమర్శించే వారి అజ్ఞానాన్ని చూపుతుందని ఆమె స్పష్టం చేశారు.శ్రేష్టా అయ్యర్ యొక్క ఈ స్పందన సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కొందరు ఆమెకు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, క్రీడాభిమానులు హద్దులు పాటించాలని, ఆటను ఆటలా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆటగాళ్ల వ్యక్తిగత జీవితాల్లోకి చొచ్చుకుపోవడం, వారి కుటుంబ సభ్యులను దూషించడం సరైనది కాదని వారు అంటున్నారు. ఈ ఘటన క్రీడా ప్రపంచంలో అభిమానుల ప్రవర్తనపై మరోసారి చర్చకు దారితీసింది.

# ఐపీఎల్‌లో ఆ మ్యాచ్ ఫిక్సింగ్ సైలెంట్ అయిన టీం



రాజస్థాన్ రాయల్స్ , లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు సంచలనం సృష్టించాయి. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ యొక్క తాత్కాలిక కమిటీ కన్వీనర్ జైదీప్ బిహాని ఈ ఆరోపణలు చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో రాజస్థాన్ రాయల్స్ విఫలమైన తీరును ఆయన ప్రశ్నించారు. చివరి ఓవర్‌లో కేవలం 9 పరుగులు చేయాల్సి ఉండగా, 6 పరుగులు మాత్రమే చేసి 2 పరుగుల తేడాతో ఓడిపోవడం అనుమానాస్పదంగా ఉందని ఆయన అన్నారు.ఈ ఆరోపణలు క్రికెట్ వర్గాల్లో కలకలం రేపాయి. ఒకవైపు కొందరు అభిమానులు బిహాని వాదనతో ఏకీభవిస్తూ సోషల్ మీడియాలో తమ అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు తమ జట్టు ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నమని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, బిహానిపై చర్య తీసుకోవాలని కోరుతూ వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశారు.

ఈ సంఘటన పాలక మండలికి ఒక సవాలుగా మారింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు టోర్నమెంట్ యొక్క విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తాయి. కాబట్టి, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. ఒకవేళ ఫిక్సింగ్ జరిగినట్లు తేలితే, సంబంధిత వ్యక్తులు మరియు జట్టుపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

గతంలో కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. 2013లో స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణం వెలుగులోకి రావడంతో రాజస్థాన్ రాయల్స్ మరియు చెన్నై సూపర్ కింగ్స్ జట్లను రెండేళ్ల పాటు నిషేధించారు. మళ్లీ ఇప్పుడు ఇటువంటి ఆరోపణలు రావడం క్రికెట్ అభిమానులను కలవరపరుస్తోంది. ఈసారి నిజానిజాలేంటో తేలాల్సి ఉంది. అయితే దీనిపై ఐపీఎల్ యాజమాన్యం ఇప్పటి వరకు స్పందించలేదు. మరి ఈ ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది.

# ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ అప్రతిహతంగా దూసుకెళ్తోంది



ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ అప్రతిహతంగా దూసుకెళ్తోంది తిరుగులేని విజయాలను అందుకుంటోంది. ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో రెండింట్లో మాత్రమే ఓడిందీ జట్టు. ఆరు విజయాలతో 12 పాయింట్లను దక్కించుకుంది. పాయింట్ల పట్టికలో టాపర్‌గా నిలిచింది.సోమవారం రాత్రి కోల్‌కత ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లోకల్ టీమ్ కోల్‌కత నైట్‌రైడర్స్‌ను ఓడించింది. 39 పరుగుల తేడాతో మట్టికరిపించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని రంగాల్లోనూ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఒకరకంగా మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చివేసింది గుజరాత్.తొలి వికెట్ భాగస్వామ్యానికి 114 పరుగులను జోడించిందంటే ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ అద్భుతంగా రాణిస్తోన్నారు. సాయి.. మరో హాఫ్ సెంచరీని తన ఖాతాలో వేసుకున్నాడు. 36 బంతుల్లో మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 52 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్‌ను అందుకున్నాడు.ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్‌లల్లో 417 పరుగులు చేశాడీ లెఫ్ట్ హ్యాండర్. అతని బ్యాటింగ్ యావరేజ్.. 52.12. 152 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేశాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్ జోస్ బట్లర్ మెరుపు ఇన్నింగ్ ఆడటం- గుజరాత్ టైటాన్స్ భారీ స్కోర్‌ను నిర్దేశించగలిగింది ప్రత్యర్థికి. 23 బంతుల్లోనే 41 పరుగులు సాధించాడు బట్లర్. బౌలర్లను తుత్తునీయలు చేశాడు.శుభ్‌మన్ గిల్ కేప్టెన్సీకి అద్దం పట్టిందీ మ్యాచ్. బ్యాటర్ కమ్ కేప్టెన్‌గా డ్యుయెల్ రోల్‌ను సమర్థవంతంగా నిర్వర్తిస్తోన్నాడు. ఈ మ్యాచ్‌లోనూ చెలరేగి ఆడాడు. 55 బంతుల్లో 90 పరుగులు చేశాడు. ఇందులో మూడు భారీ సిక్సర్లు, 10 ఫోర్లు ఉన్నాయి.

జట్టు కేప్టెన్‌గా గిల్‌కు ఇది రెండో సీజన్ మాత్రమే. గత ఏడాదే అతను కేప్టెన్‌గా అపాయింట్ అయ్యాడు. అప్పటి వరకు జట్టుకు కేప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యా.. ముంబై ఇండియన్స్‌కు తరలి వెళ్లడంతో ఫ్రాంఛైజీ గిల్‌కు పగ్గాలు అప్పగించింది. తొలి సీజన్‌లో విఫలం అయ్యాడు గిల్.గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ లీగ్స్ దశలో ఆడిన 14 మ్యాచ్‌లల్లో గెలిచింది అయిదే. ఏడింట్లో ఓడింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బ్యాటర్‌గా కూడా గిల్ పెద్దగా మెరుపులు మెరిపించలేకపోయాడు. కేప్టెన్‌గా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు అప్పట్లో.ఏడాది తిరిగేసరికి జట్టును టేబుల్ టాపర్‌గా నిలపగలిగాడు. వరుస విజయాలను అందించగలుగుతున్నాడు. ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లల్లోనే ఓడింది గుజరాత్. తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్, ఆ తరువాత లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో పరాజయాన్ని చవిచూసిందంతే. మిగిలిన అన్నింట్లోనూ తడాఖా చూపింది.

# గుడ్ న్యూస్ చెప్పిన ఆర్బీఐ...

### ఇకపై వారికి కూడా బ్యాంక్ అకౌంట్




సాధారణంగా ఎవరైనా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలంటే కచ్చితంగా 18 ఏళ్లు నిండాలనే విషయం తెలిసిందే. సొంతంగా అకౌంట్ ఓపెన్ చేయాలనుకునే వారికి ఈ నిబంధన వర్తిస్తుంది. అయితే తాజాగా 10 ఏళ్లు నిండిన వారు కూడా స్వతంత్రంగా బ్యాంకు ఖాతాలు తెరవడానికి అనుమతిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో చిన్న పిల్లలు కూడా ఆర్థిక లావాదేవీల్లో భాగస్వామం కానున్నారు.

జూల్ 1, 2025 నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. దేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకులు, రాష్ట్ర, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు ఈ నిబంధనలను అనుసరించాల్సి ఉంటుంది. అయితే బ్యాంక్ అకౌంట్ జారీ చేసే విషయంలో, ఖాతాల నిర్వహణ విషయంలో కొన్ని పరిమితులు, నిబంధనలు బ్యాంకులకు నిర్ణయించే అవకాశాన్ని ఆర్బీఐ కల్పించింది. పిల్లల్లో చిన్న నాటి నుంచే ఆర్థిక క్రమశిక్షణ అలవాటవుతుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.రిస్క్ మేనేజ్‌మెంట్ పాలసీల ప్రకారం అకౌంట్‌లో జమ చేయగల గరిష్ట మొత్తం, నిర్వహించగల బ్యాలెన్స్, ఇతర లావాదేవీలపై పరిమితులు విధించవచ్చు. అలాగే, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎం/డెబిట్ కార్డులు, చెక్కు పుస్తకాల వంటి అదనపు సదుపాయాలను అందించే విషయంలోనూ బ్యాంకులు తమ విచక్షణను ఉపయోగించవచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం కూడా పదేళ్ల వయసున్న వారికి కూడా బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి. అయితే వీటికి తల్లిదండ్రులు గార్డియన్‌గా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇప్పుడు నేరుగా మైనర్‌లు బ్యాంకు అకౌంట్‌ను కంట్రోల్ చేసుకునే అవకాశం కల్పించారు.అలాగే 10 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న మైనర్లు అనుమతించవచ్చు.

# ఐపీఎల్ 2025లో మ్యాచ్ ఫిక్సింగ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ సగం దాటింది. ఉత్కంఠగా సాగుతున్న ఐపీఎల్ 2025 లో ఇప్పటివరకు 39 మ్యాచ్‌లు జరిగాయి. భారీ అంచనాలున్న టీమ్స్ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయింది. అంచనాలు లేని జట్లు అదరగొడుతున్నాయి.ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ అదరగొడుతున్నాయి. కోల్‌కతా, ముంబై కూడా ప్లేఆఫ్స్ రేసులో ఉన్నాయి. వరుస ఓటములతో చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ పరిస్థితి దారుణంగా ఉంది. అయితే, ఇప్పుడు 'మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు' సంచలనంగా మారాయి. గెలిచే మ్యాచ్ లో ఓడిపోవడంతోనే ఇప్పుడు మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వస్తున్నాయి. ఐపీఎల్ 2025 36వ మ్యాచ్ లో లక్నో-

రాజస్థాన్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో లక్నో 180 పరుగులు చేసింది. రాజస్థాన్ దాదాపు గెలిచేసింది. వైభవ్, యశస్వి అర్ధశతకాలు చేశారు.చివరి ఓవర్లో 9 పరుగులు కావాలి. ఇంకా 6 వికెట్లు చేతిలో ఉన్నాయి. కానీ, లక్నో బౌలర్ ఆవేష్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి 2 పరుగుల తేడాతో తన జట్టును గెలిపించాడు. అయితే, రాజస్థాన్‌పై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు నెటిజన్లు.రాజస్థాన్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడిందాం అంటూ సోషల్ మీడియా వేదికగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఈ మ్యాచ్ లో 6 వికెట్లు చేతిలో ఉన్న చివరి ఓవర్ లో 9 పరుగులు చేయలేకపోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 180/5 పరుగులు చేసింది. సెకండ్ బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 178/5 పరుగులు చేసింది.

## ఐపీఎల్ లో గబ్బర్ రికార్డు బద్దలుకొట్టిన రోహిత్ శర్మ



భారత జట్టు కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మరో రికార్డు సాధించాడు. గబ్బర్ శిఖర్ ధావన్‌ను అధిగమించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో రెండో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా నిలిచాడు. వాంఖడే స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే)తో జరిగిన మ్యాచ్‌లో హిట్ మ్యాన్ ఈ ఘనత సాధించాడు. సమయంలో రోహిత్ ఖాతాలో 6,786 ఐపీఎల్ పరుగులు ఉన్నాయి. ఈ మ్యాచ్ లో 45 బంతుల్లో 76లి పరుగులు చేశాడు అందులో 4 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 168.89 గా ఉంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఇది రోహిత్ కు తొలి అర్ధ సెంచరీ.రోహిత్ శర్మ ఐపీఎల్ కెరీర్ఐపీఎల్ 2025 సీజన్‌లో ఏడు ఇన్నింగ్స్‌లలో 158 పరుగులు చేశాడు. సగటు 26.33, స్ట్రైక్ రేట్ 154.90తో ఒక హాఫ్ సెంచరీ కొట్టాడు. మొత్తంగా 264 ఐపీఎల్ మ్యాచ్‌లు, 259 ఇన్నింగ్స్‌లలో దక్కన్ ఛార్జర్స్, ముంబై ఇండియన్స్ తరపున ఆడిన రోహిత్ 6,786 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 44 అర్ధ సెంచరీలు చేశాడు. ఐపీఎల్ లో రోహిత్ శర్మ అత్యధిక వ్యక్తిగత స్కోరు 109లి పరుగులు. శిఖర్ ధావన్ 222 ఐపీఎల్ మ్యాచ్‌లలో 6,769 పరుగులు చేశాడు, సగటు 35.25, స్ట్రైక్ రేట్ 127 పైగా, రెండు సెంచరీలు, 51 అర్ధ సెంచరీలు.

## విరాట్ కోహ్లీ రికార్డును బద్దలుకొట్టిన శుభ్‌మన్ గిల్



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఐపీఎల్ 2025 39వ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తలపడ్డాయి. గుజరాత్ టీమ్ మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించి కోల్‌కతాపై ఏకపక్ష విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 198 పరుగులు చేసింది. సెకండ్ బ్యాటింగ్ లో కేకేఆర్ 159 పరుగులు మాత్రమే చేసి 39 పరుగల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో గుజరాగ్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ సూపర్ బ్యాటింగ్ తో అదరగొట్టాడు. జీటీ కెప్టెన్ గిల్ 90 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.తన సంచలనాత్మక ఇన్నింగ్స్‌తో గిల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. దీంతో భారత మాజీ కెప్టెన్, రన్ మిషన్ విరాట్ కోహ్లీ రికార్డును గిల్ బద్దలు కొట్టాడు.గిల్ తన కెరీర్‌లో అన్ని టీ20 మ్యాచ్‌లలో కలిపి 12 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. 25 ఏళ్ల వయసులో ఒక భారత ప్లేయర్ గెలుచుకున్న అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల రికార్డు ఇది. విరాట్ కోహ్లీ గతంలో 25 ఏళ్ల వయసులో 11 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలు చుకున్నాడు. ఇప్పుడు గిల్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల రికార్డును బద్దలు కొట్టాడు.

# ఛార్జీల మోత.. మే 1 నుంచే



మే 1 నుండి దేశవ్యాప్తంగా నుండి డబ్బు విత్‌డ్రా చేయడం ఖరీదైనది అవుతుంది. ప్రస్తుతం, చాలా మంది ఉపయోగిస్తున్నారు, కాబట్టి ఈ వార్త చాలా ముఖ్యమైనది.మే 1, 2025 నుండి, ఒక నిర్దిష్ట పరిమితి తర్వాత ఇతర బ్యాంకుల నుండి డబ్బు విత్‌డ్రా చేయడానికి ?17 నుండి19కి పెరుగుతుంది. మెట్రో నగరాల్లో ఇతర బ్యాంకుల నెలకు 5 ఉచిత లావాదేవీలు మరియు నాన్-మెట్రో నగరాల్లో 3 ఉచిత లావాదేవీల పరిమితి ఉంది. ఈ పరిమితి తర్వాత, అదనపు ఛార్జీలు వసూలు చేయబడతాయి.డబ్బు విత్‌డ్రా చేయడమే కాకుండా, బ్యాలెన్స్ చెక్ చేయడానికి కూడా అదనపు ఛార్జీలు వసూలు చేయబడతాయి. ఇది 7 నుండి 9కి పెరుగుతుంది. నెట్‌వర్క్ ఆపరేటర్లు మరియు వైట్ లేబుల్ కంపెనీలు ఇంటర్ఛేంజ్ ఫీజును పెంచాలని కోరాయి. వారి నిర్వహణ మరియు నిర్వహణ ఖర్చులు పెరిగాయని వారు పేర్కొన్నారు.దీని ఫలితంగా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ అభ్యర్థనను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సమర్పించింది, దానికి అంగీకరించింది. ఇతర బ్యాంకుల నుండి డబ్బు విత్‌డ్రా చేయడానికి లేదా బ్యాలెన్స్ చెక్ చేయడానికి వినియోగదారులు ఇప్పుడు ఎక్కువ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.ఈ అదనపు ఛార్జీలను నివారించడానికి, తరచుగా ఉపయోగించే వారు తమ సొంత బ్యాంకు ఉపయోగించాలి లేదా డిజిటల్ చెల్లింపులను ఉపయోగించాలి.

## టోల్ ట్యాక్స్ కొత్త రూల్ కార్డులతో టోల్




కొత్త నియమం మే 1 నుండి అమలులోకి వస్తో ంది. ఇక నుండి డెబిట్, క్రెడిట్ కార్డుల నుండి కూడా డబ్బులు తీసుకు ంటారు. ఈ విషయాన్ని రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ నియమం భారతదేశాన్ని డిజిటలైజేషన్, నగదు రహిత భారతదేశం వైపు మరింత ముందుకు తీసుకెళ్తుంది. వ్యవస్థ కొనసాగుతుంది, అయితే అభివృద్ధి కోసం ఈ కొత్త పద్ధతి ప్రారంభించబడుతోంది. టోల్ వసూళ్లలో పారదర్శకతను తీసుకురావడానికి, బూత్‌లలో మాన్యువల్ జోక్యాన్ని తగ్గించడానికి ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు.ఈ వ్యవస్థ మీ వాహనం నంబర్‌ను గుర్తించి, లింక్ చేసిన కార్డును ధృవీకరించి, స్వయంచాలకంగా టోల్ ఫీజును తీసివేస్తుంది. అప్పట్లో టోల్ ట్యాక్స్ చెల్లించడానికి అందరు డ్రైవర్లు నగదు డబ్బులు ఇవ్వవలసి వచ్చేది. ఇప్పుడు నగదు కాదు. టోల్ ట్యాక్స్ చెల్లించడానికి డెబిట్ లేదా క్రెడిట్ కార్డును ఉపయోగించవచ్చు.

## స్టూడెంట్స్ ని తప్పుదోవ పట్టిస్తున్న అల్లు అర్జున్ శ్రీలీల



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మొన్నటి వరకుథియేటర్ వివాదంలో ఇరుక్కున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరో వివాదం ఆయన్ని వెంటాడుతుంది.పలు ఎడ్యూకేషన్ సంస్థలను ప్రమోట్ చేసే విషయంలో అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు స్టూడెంట్స్ యూనియన్స్. బన్నీతోపాటు హీరోయిన్ శ్రీలీలపై కూడా కేసులకు వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్, శ్రీలీల పై డీజీపీకి ఫిర్యాదు..కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటూ విద్యార్థులను, పేరెంట్స్ ని తప్పుదోవ పట్టిస్తున్న అల్లు అర్జున్, శ్రీలీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు చేశారు. అంతేకాదు ఈ క్రమంలో ప్రముఖ విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలేజీలను తప్పుదోవ పట్టిస్తున్న అల్లు అర్జున్, శ్రీలీలఅల్లు అర్జున్, శ్రీలీల కొన్ని విద్యాసంస్థలను సమర్థించి విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నారని, శ్రీ చైతన్యలో విద్యార్థులు తప్ప మరెవరూ మంచి ర్యాంకులు పొందరని, వారు మాత్రమే మంచి విద్యని అందిస్తున్నారని వారు చెబుతున్నారని,అలాంటి వారిని నమ్మి స్టూడెంట్స్ లక్షల ఫీజులు చెల్లించి ఆయా విద్యా సంస్థల్లో చేరితే చాలా ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్స్ లో అనేక సమస్యలను ఫేస్ చేస్తున్నారని ఆరోపించారు. కాసుల కోసం సెలబ్రిటీలు విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నారు ఆరోపిస్తున్నారు.

## కియారా అద్వానీ ప్లేస్ లోకి కృతి సనన్ భారీ బడ్జెట్ చిత్రంలో ఛాన్స్



బాలీవుడ్ నటి కృతి సనన్, ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డాన్ 3'లో రణ్‌వీర్ సింగ్‌తో కలిసి నటించనున్నట్లు సమాచారం. కియారా అద్వానీ గర్భం, వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమా నుండి తప్పుకోవడంతో, కృతి సనన్ ప్రధాన పాత్రలో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ ఫ్రాంచైజీలో ప్రియాంక చోప్రా, షారుఖ్ ఖాన్ నటన అద్భుతంగా ఉండగా, కృతి సనన్ కొత్తగా ఏమి చేస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.దర్శకుడు ఫర్హాన్ అక్తర్ దశాబ్దం తర్వాత 'డాన్' ఫ్రాంచైజీకి తిరిగి వస్తున్నారు. కొత్త నటీనటులు, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమాను తీర్చిదిద్దాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చిత్రం ఎక్కువగా యూరప్‌లో చిత్రీకరించనున్నట్లు, అంతర్జాతీయ స్టంట్ బృందం యాక్షన్ సన్నివేశాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. స్క్రిప్ట్ పూర్తయింది, ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2025 అక్టోబర్ లేదా నవంబర్‌లో చిత్రీకరణ ప్రారంభం కానుంది. కృతి ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల నుండి మిశ్రమ స్పందన వచ్చింది. ఈ పాత్రకు తగిన తెర ఉనికి, నటనా ప్రతిభ ఆమెకు ఉన్నాయని చాలా మంది నమ్ముతున్నారు. 'డాన్' సినిమాలో ఆమె ఎలా సరిపోతుందోనని మరికొందరు ఆసక్తిగా ఉన్నారు. సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొంతమంది అభిమానులు ఆమె నటనను మునుపటి చిత్రాలలో రోమా పాత్రలో ప్రియాంక చోప్రా నటనతో పోలుస్తున్నారు.'డాన్ 3'లో నటించడానికి ముందు, కృతి సనన్ ఆనంద్ ఎల్ రాయ్ 'తేరే ఇష్క్ మే' మరియు దినేష్ విజాన్ 'కాక్‌టెయిల్ 2' సినిమాలను పూర్తి చేయనుంది. 'నై నవెలి' అనే హారర్ థ్రిల్లర్‌లో కూడా ఆమె నటించే అవకాశం ఉంది. ఈ సినిమా 2026లో విడుదల కానుంది. 'డాన్ 3' బాలీవుడ్‌లో అతిపెద్ద ప్రాజెక్ట్‌లలో ఒకటి కానుంది. ఈ సినిమాలో కృతి పాత్ర ఆమె కెరీర్‌లో కొత్త మైలురాయిగా నిలుస్తుంది.

## అప్పటి చిరంజీవి ఫార్ములానే ఇప్పుడు అల్లు అర్జున్ ఫాలో అవుతున్నాడా ప్రియదర్శి ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రియదర్శి మెయిన్ లీడ్ సారంగపాణి జాతకం మూవీ రూపొందింది. వెన్నెల కిశోర్, వైవా హర్ష కీలక పాత్రలు పోషించారు. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీని శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించారు. ఈ శుక్రవారం(ఏప్రిల్ 25)న విడుదల కానుంది.ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొన్న ప్రియదర్శి మాట్లాడుతూ జాతకాలపై ఓపెన్ అయ్యారు. సారంగపాణి జాతకం చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు.

మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ బిజినెస్ పరంగా, థియేటర్ల పరంగా అన్నీ లెక్కేసుకుని ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం అని తెలిపారు.

జాతకాలు నమ్మాలి అని కానీ నమ్మకూడదు అని కానీ మేం చెప్పం. కానీ ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపిస్తాం. ఏ సైడ్ తీసుకుని మాత్రం కథను చెప్పలేదు. ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది.ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను అని అన్నారు. ఇంద్రగంటి, శివలెంక కృష్ణ ప్రసాద్ ప్యాషన్ ఉన్న మేకర్స్ అని తెలిపారు. చిరంజీవి, రజనీ కాంత్ చేసిందే బన్నీ చేస్తున్నారు..మన ఇండస్ట్రీలో యాక్షన్ హీరోలున్నారు. మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ చిత్రాలకు మంచి కలెక్షన్స్ కూడా వస్తుంటాయి. కానీ నాని 'దసరా' చేశారు. ఆ వెంటనే 'హాయ్ నాన్న' అని కూడా చేశారు. అవి రెండు హిట్లే అయ్యాయి. ఒకప్పుడు చిరంజీవి, రజినీకాంత్ , బాలకృష్ణ అదే ఫార్మాట్‌ను అనుస రించారు. అన్ని రకాల చిత్రాలను చేసి మెప్పించారు.నేను కూడా అలానే చేయాలని అనుకుంటున్నాను. ప్రస్తుతం జనాలు కంటెంట్ ఉన్న చిత్రాల్నే ఎంకరేజ్ చేస్తు న్నారు. కామెన్ మెన్ కథల్నే జనాలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. లక్కీ భాస్కర్, పుష్ప వంటి చిత్రాల్లో కామన్ మెన్ హీరోగా మారుతాడు. అప్పట్లో చిరంజీవి గారు కూడా అదే ఫార్మాట్‌లో చాలా చిత్రాలు చేసి అందరినీ మెప్పించారు. కొత్త ప్రాజెక్ట్ ల గురించి ప్రియదర్శి..ఏషియన్ సినిమాస్‌లో 'ప్రేమంటే' అనే సినిమాను కొత్త దర్శకుడితో చేస్తున్నాను. గీతా ఆర్ట్స్‌లో బన్నీ వాస్ గారి నిర్మాణంలో 'మిత్రమండలి' అనే మరో ప్రాజెక్టుని చేస్తున్నాను. ఇంకా కొన్ని కథలు వింటున్నాను. బలమైన పాత్రలుండే సినిమాల్ని ఎక్కువగా చేయాలని అనుకుంటున్నాను.

## ఆమిర్ ఖాన్ హీరోగా 7 భారీ డిజాస్టర్లు, లాల్ సింగ్ చద్దా నుంచి దగ్స్ ఆఫ్ హిందుస్తాన్ వరకు



1994లో ఆమిర్ ఖాన్, సల్మాన్ ఖాన్ హీరోలు గా వచ్చిన 'అందాజ్ అప్నా అప్నా' సినిమా సూపర్ ఫ్లాప్ అయ్యింది. ఇద్దరు హీరోలు ఉన్నా ఏమాత్రం బాక్సాఫీస్ ను ప్రభావింతం చేయలేకపో యింది. 1995లో వచ్చిన ఆమిర్ ఖాన్ 'అకేలే హమ్ అకేలే తుమ్' కూడా ఫ్లాప్ అయ్యింది. 6 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈ సినిమా కేవలం 3 కోట్లు మాత్రమే వసూలు చేసింది.1995లో వచ్చిన 'బాజీ' బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్ అయ్యింది. ఈసినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. 2000లో వచ్చిన 'మేళా' సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. అమీర్ ఖాన్, ట్వింకిల్ ఖన్నా, ఫైసల్ ఖాన్ ప్రధాన పాత్రలు పోషించారు. మేళా 7 జనవరి 2000న విడుదలైంది. 16 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈమూవీ 15.04 కోట్లు వసూలు చేసింది.2005లో వచ్చిన 'మంగల్ పాండే: ది రైజింగ్' కూడా ఫ్లాప్. 40 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈ సినిమా కేవలం 27 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాని అది నిరాశే అయ్యింది. 2018లో వచ్చిన 'థగ్స్ ఆఫ్ హిందూస్థాన్' ఘోరంగా ఫ్లాప్ అయ్యింది. 310 కోట్ల బడ్జెట్ తో తీసిన ఈ సినిమా కేవలం 150 కోట్లు వసూలు చేసింది. టాలీవుడ్ నుంచి బాహుబలి సినిమాలు హిట్ అయిన తరువాత బాలీవుడ్ పోటీగా తీసిన చిత్రం ఇది. 2022లో వచ్చిన ఆమిర్ ఖాన్ 'లాల్ సింగ్ చడ్డా' 180 కోట్ల బడ్జెట్ తో తీసి 129 కోట్లు వసూలు చేసింది. ఈసినిమాలో టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య కూడా నటించారు.

## అతనితో పెళ్లా.. బిగ్ బాంబ్ పేల్చిన తమన్నా



హీరోయిన్ తమన్నా ప్రస్తుతం గాఢమైన ప్రేమలో ఉన్న విషయం అందరికి తెలిసిందే. తమన్నా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉంది. వీరిద్దరూ చాలా రోజుల నుంచి డేటింగ్‌లో ఉన్నారు. వీరిద్దరి వ్యవహారం గురించి బాలీవుడ్ మీడియాలో చాలా కథనాలు వెలువడ్డాయి.రిలేషన్ గురించి వీరిని ప్రశ్నించగా..అలాంటిది ఏమీ లేదని..తామిద్దరం కేవలం స్నేహితులమే అంటూ మొదట్లో కలరింగ్ ఇచ్చారు. విజయ్ వర్మ కుటుంబంలో జరిగిన ఓ ఫంక్షన్‌లో తమన్నా తళుక్కున మెరిసింది. ఆ తర్వాత ఇద్దరు కలిసి విదేశాలకు వెళ్లారు.దీంతో విజయ్ వర్మతో తమన్నా ప్రేమలో ఉందని అందరికి అర్థం అయింది. ఇదే సమయంలో తమ బంధంపై ఈ జంట గతేడాది చివర్లో ఓ క్లారిటీ ఇచ్చారు. తమ మధ్య ఉన్న ప్రేమను బయటపెట్టారు. మేమిద్దరం ప్రేమించుకుంటున్నామని..త్వరలోనే పెళ్లికి చేసుకోబోతున్నామంటూ ఈ జంట ప్రకటించింది. ఇక పెళ్లే అనుకున్న తరుణంలో తమన్నా చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఓ ఈవెంట్‌లో పాల్గొన్న తమన్నా పెళ్లిపై షాకింగ్ కామెంట్స్ చేశారు. మీరు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారో చెబుతారా అని మీడియా వేసిన ప్రశ్నకు ఇప్పట్లో తనకు పెళ్లి చేసుకునే ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా లవర్ విజయ్ వర్మతో పెళ్లి పీటలు ఎక్కుతుందని అందరూ భావిస్తున్న తరుణంలో, ఇప్పట్లో ఆ ఆలోచనే లేదని చెప్పి షాకిచ్చింది. ఇక ఇదే సమయంలో తమన్నా చేసిన కామెంట్స్ మరెన్ని అనుమానాలకు తెర తీసింది.సరిగ్గా ఇదే సమయంలో తమన్నా సోషల్ మీడియాలో ప్రియుడి ఫొటోలను తొలగించింది. గతంలో ఇద్దరు కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలు డిలీట్ చేసింది తమన్నా. అయితే వీరిద్దరు విడిపోయి చాలాకాలం అయిందని బాలీవుడ్ మీడియా కథనాలు ప్రసారం చేస్తున్నాయి. తమన్నా, విజయ్ వర్మల మధ్య అభిప్రాయభేదాలు రావడంతోనే వీరు విడిపోయినట్టు తెలుస్తోంది. దీంతో తమన్నా ఖాతాలో మరో బ్రేకప్ స్టోరీ చేరినట్టు అయింది. గతంలో పలుమార్లు ప్రేమాయణం సాగించిన తమన్నా,

## మహేష్ బాబు, నాగార్జునతో భారీ మల్టీ స్టారర్ ప్లాన్ చేసిన స్టార్ డైరెక్టర్, ఎందుకు వర్కౌట్ అవ్వలేదు



సూపర్ స్టార్ మహేష్ బాబు పాన్ వరల్డ్ ఇమేజ్ కు చాలా దగ్గరలో ఉన్నాడు. కింగ్ నాగార్జున గ్లామర్ ఫిట్ నెస్ విషయంలో ఇప్పటికీ కుర్ర హీరోలకు పోటీ ఇస్తూ ఉన్నారు. ఈ ఇద్దరు హీరోలు ఎవరికి వారు టాలీవుడ్ పై ఏదో ఒక రకంగా గట్టి ప్రభావం చూపించిన హీరోలే. అంతే కాదు ఇద్దరు గతంలో మల్టీ స్టారర్ మూవీస్ చేసి హిట్ కొట్టినవారే.సోలో హీరోలుగా టాలీవుడ్ ను ఏలిని వీరిద్దరు కలిసి ఒక సినిమాలో కనిపిస్తే చూడాలని ప్రతీ అభిమానికి ఉంటుంది. అంతే కాదు నాగార్జున, మహేష్ బాబు కాంబినేషన్ లో ఓ మల్టీ స్టారర్ మూవీ కూడా ప్లాన్ చేశారట. కాని అది సెట్స్ వరకూ రాలేదు. కారణం ఏంటి? వీరిద్దరితో మల్టీ స్టార మూవీ ప్లాన్ చేసిందివరో కాదు డైరెక్టర్ కృష్ణ వంశీ. అవును ఫ్యామిలీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కృష్ణ వంశీ చేసిని సినిమాలన్నీ అప్పట్లో బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. నాగార్జున , మహేష్ బాబులతో కూడా విడివిడిగా హిట్ సినిమాలు చేశాడు కృష్ణ వంశీ. కింగ్ నాగార్జునతో ఆయన చేసిన నిన్నే పెళ్లాడత ఎంత హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటు ఫ్యామిలీ ఆడియన్స్ కు ఇటు యూత్ ను కూడా ఆకట్టుకుంది ఆ మూవీ. ఇక మహేష్ బాబుతో మురారి సినిమా ను డైరెక్ట్ చేశాడు కృష్ణ వంశీ. ఈసినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. ఈ ఇద్దరు హీరోలతో హిట్ సినిమాలు చేసిన కృష్ణ వంశీ.. మల్టీ స్టారర్ కూడా ప్లాన్ చేశాడట. ఇద్దరికి కథ కూడా వినిపించాడట. కాని ఎందుకో ఇద్దరు హీరోలు ఈ సినిమా విషయంలో ఇంట్రెస్ట్ చూపించకపోవడంతో వంశీ కూడా వెనక్కి తగ్గినట్టు తెలుస్తోంది. ఇక కింగ్ నాగార్జున గతంలో మల్టీ స్టారర్స్ చేశాడు. కార్తి కాంబోలో ఊపిరి, నాని కాంబినేషన్ లో దేవదాస్ లాంటి సినిమాలు చేశాడు నాగ్. ప్రస్తుతం సోలో హీరోగా సక్సెస్ సాధించలేకపతున్నాడు నాగ్. గ్లామర్, ఫిట్ నెస్ విషయంలో మాత్రం కుర్ర హీరోలకు పోటీ ఇస్తున్నాడు. ఇక హీరోయిజం ఉన్న క్యారెక్టర్ రోల్స్ వైపు అడుగులు వేస్తున్నాడు నాగార్జున, ప్రస్తుతం రజనీకాంత్ కాంత్ కూలీ సినిమాలో నటిస్తున్నాడు. అంతే కాదు బిగ్ బాస్ తెలుగు హోస్ట్ గా గత ఆరు సీజన్లు సక్సెస్ ఫుల్ గా రన్ చేశాడు. రాబోయే సీజన్ కూడా నాగార్జుననే చేయబోతున్నట్టు తెలుస్తోంది.

ఇక సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా మల్టీ స్టారర్ మూవీస్ చేశాడు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో వెంకటేష్ కాంబినేషన్ లో హిట్ కొట్టాడు. ఆతరువాత ఆయన మల్టీ స్టారర్ మూవీ చేయలేదు. ప్రస్తుతం రాజమౌళి మూవీతో బిజీగా ఉన్నాడు. 1000 కోట్ల భారీ బడ్జెట్ తో ఈసినిమా తెరకెక్కుతోంది. అమెజాన్ అడ్వెంచర్ మూవీగా రాబోతోంది ఈసినిమా. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ కూడా కంప్లీట్ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈసినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రా నటిస్తోంది.

## తల్లి, కొడుకులు కాస్తా భార్యాభర్తలయ్యారుగా



చిత్ర పరిశ్రమలో హీరోలు, హీరోయిన్ల మధ్య ప్రేమ చిగురించడం కొత్తేమీ కాదు. కలిసి పనిచేసే సందర్భంలో స్నేహం పెరగడం.. ఆ తర్వాత ప్రేమలో పడటం.. చివరకు అది పెళ్లి వరకు వెళ్లడం తరచూ జరిగే విషయం. బాలీవుడ్ నుంచీ టాలీవుడ్ వరకు ఎన్నో ప్రేమకథలు, ప్రేమవివాహాలు మనం చూసాం. ప్రముఖులు అయిన సైఫ్ అలీ ఖాన్ – కరీనా కపూర్, అభిషేక్ బచ్చన్–ఐశ్వర్యా రాయ్, రణవీర్ సింగ్–దీపికా పదుకొణ, రణ్ బీర్ కపూర్ – అలియా భట్, విక్కీ కౌశల్ – కత్రీనా కైఫ్.. మహేష్ బాబు – నమ్రతా ఇలా ఎన్నో జంటలు ఉన్నాయి.అంతే కాకుండా ప్రేమ పెళ్లిళ్లు ఈ మధ్య వరుసగా విడాకుల బాట పట్టడం కూడా చూస్తున్నాం. కానీ కొన్ని ప్రేమకథలు మాత్రం ఎంతో ఆశ్చర్యంగా ఉంటాయి. ఈ తరహా లవ్ స్టోరీ లలో ప్రముఖ నటి కిష్వర్ మర్చంట్ అలానే నటుడు సుయాష్ రాయ్‌లది. ఈ జంట ఓ టీవి సీరియల్‌లో తల్లి–కొడుకు పాత్రల్లో నటించగా.. ఆ తర్వాత వారి పరిచయం ప్రేమగా మారి, చివరికి భార్యాభర్తలుగా మారారు.

2010లో ప్రారంభమైన 'ప్యార్ కీ యే ఒక కహానీ' అనే సీరియల్‌లో కిష్వర్ తల్లి పాత్రను పోషించగా.. సుయాష్ ఆమె కొడుకుగా నటించాడు. తెరపై తల్లి కొడుకులుగా కనిపించిన ఈ జంట నిజ జీవితంలో మాత్రం భార్య భర్తలు అయ్యారు. వీరిద్దరూ ప్రేమలో పడిన తర్వాత కిష్వర్ తనకంటే ఎనిమిదేళ్లు చిన్నవాడు కావడంతో.. మొదట సుయాష్ కుటుంబం ఈ పెళ్లికి ఒప్పుకోలేదు. కాబోయే కోడలు పెద్దదని వ్యతిరేకత వ్యక్తం చేశారు. కానీ ప్రేమకు ఏది అడ్డు కాదని నిరూపిస్తూ తల్లిదండ్రులను ఒప్పించి.. 2016లో ఇద్దరూ అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు.అయితే వారి పెళ్లి తర్వాత కూడా ఈ జంట ట్రోలింగ్ కి గురైంది. వారి మధ్య వయస్సును ఉద్దేశించి కొంతమంది సోషల్ మీడియాల్లో విమర్శలు చేశారు. కానీ ఆ కామెంట్స్ ని ఏ మాత్రం పట్టించుకోకుండా వారిద్దరూ అన్యోన్యంగా తమ దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్నారు. 2021లో వీరిద్దరికీ ఒక కుమారుడు జన్మించాడు.

మరోవైపు కిష్వర్ మర్చంట్ మాత్రం టీవీ రంగంలో తనదైన స్థానం సంపాదించుకుంది. ప్యార్ కీ యే ఒక కహానీ, ఏక్ హసీనా థీ, ఇత్నా కరో నా ముఝే ప్యార్ వంటి హిట్ సీరియల్స్‌తో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

## ప్రశాంత్ నీల్‌తో సినిమా కోసం ఎన్టీఆర్ ఎన్ని కిలోలు తగ్గారో తెలుసా



సినిమా కోసం సినిమాలో పాత్రల కోసం ప్రాణం పెట్టి నటిస్తున్నారు మన హీరోలు. టాలీవుడ్ లో సీనియర్ హీరోలు నుంచి కుర్రహీరోలు వరకు సినిమాలో వారి పాత్ర కోసం బరువు పెరగడం, తగ్గడం సిక్స్ ప్యాక్ లు చేయడం వంటివి చేస్తూనే ఉంటున్నారు. గ్లోబల్ స్టార్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా ఈ కోవలోకే వస్తారు. ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు.గతంలోనూ..ఎన్టీఆర్ సినీ కెరీర్ మొదట్లో లావుగా ఉండేవారు. రాఖీ సినిమాలో బాగా లావుగా కనిపిస్తారు. ఆ తర్వాత ఎస్ఎస్ రాజమౌళితో చేసిన యమదొంగ కోసం సన్నగా మారారు. ఇక అప్పటి నుంచి బాడీని మెయింటైన్ చేస్తూ అలరిస్తూ వస్తున్నారు. ఇక టెంపర్, అరవింద సమేత వీర రాఘవ చిత్రాల్లో తారక్ సిక్స్ ప్యాక్ లో కనిపించాడు. రీసెంట్ గా వచ్చి బ్లాక్ వస్తార హిట్ కొట్టిన దేవరా సినిమాలో సైతం తండ్రి పాత్ర కోసం కొంచెం లావుగా, కొడుకు పాత్ర కోసం కొంచెం సన్నగా కనిపించారు.ఈ సినిమాలో ఎన్టీఆర్ చూడడానికి కొంచెం లావుగా కనిపిస్తాడు.

Editor, Printed, Published and Owned by KANDADI MAHENDER REDDY, Flat No.101, USHODAYA TOWERS, IDA Jeedimetla, Quthbullapur Circle,
Medchal Malkajgir District PIN : 500047 Phone : 94906 17666 , CHIEF EDITOR : CHINNABABU : 9490617567 RNI No. : Title-Code: - TELTEL12326